నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES





## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫామ్స్

జిల్లాలో ముగ్గురు బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం హైదరాబాద్‌లో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్స్ అందుకున్నారు. ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌తోపాటు జగిత్యాల, కోరుట్ల అభ్యర్థులు డాక్టర్ ఎం సంజయ్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బీ ఫామ్స్ తీసుకున్నారు.

-జగిత్యాల/ మెట్‌పల్లి/ ధర్మపురి, అక్టోబర్ 16



సిరిసిల్ల: సిద్ధమవుతున్న సభావేదిక




- సమైక్య పాలనలో ఉరిసిల్లగా ముద్ర
- సిరిసిల్లను సిరులకు నిలయంగా మార్చి చూపిస్తానని ఆనాడే చెప్పిన అధినేత
- బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలని నేతన్నలకు విజ్ఞప్తి
- స్వరాష్ట్రంలో సిరిశాలగా మార్చిన సీఎం
- ఇచ్చిన ప్రతి హామీ వంద శాతం అమలు
- కండ్ల ముందు ప్రగతి ఫలాలు
- వస్త్ర పరిశ్రమకు జీవం.. ఆగిన ఆత్మహత్యలు
- మెట్ట ప్రాంతాన్ని అభిషేకిస్తున్న కాళేశ్వరం జలాలు
- నేడు సిరిసిల్లకు కేసీఆర్ రాక
- ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఏర్పాట్లు

### మాటిచ్చి.. సిరుల సిరిసిల్లగా మార్చి..

# ప్రజా ఆశీర్వాదం కోసం

## నేడు కార్మిక క్షేత్రంలో ప్రగతి ప్రదాత కేసీఆర్ సభ

..IVలో

*2014, 2018 ఎన్నికల సమయంలో చెప్పినట్టుగానే సీఎం కేసీఆర్, సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చారు. ఉద్యమ సమయం నుంచి నాటి ఎన్నికల వరకు ఇచ్చిన ప్రతి హామీనీ వంద శాతం అమలు చేయడమే కాదు, మంత్రి కేటీఆర్ కృషితో ప్రగతి ఫలాలను కండ్ల ముందు ఆవిష్కరించారు. నాటి సమైక్య పాలనలో ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఉరిసిల్లగా పడిన ముద్రను తొలగించడమే కాదు, కుదేలైన వస్త్ర పరిశ్రమకు జీవం పోశారు. 'నేతన్నల్లారా మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలి' అని ఆనాడు విజ్ఞప్తి చేసిన ఆయన, నేడు నేత కార్మికులకు భరోసా కల్పించారు. కరువుతో తండ్లాడిన మెట్టప్రాంతాన్ని కాళేశ్వర జలాలతో అభిషేకించారు. సిరిసిల్లను కొత్తగా జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఇప్పుడు మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం వస్తున్నారు. మంగళవారం సిరిసిల్ల గడ్డపై నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననుండగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు.*

*- కరీంనగర్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ రాజన్న సిరిసిల్ల (నమస్తే తెలంగాణ)*

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్





..IVలో

## నేడు జగిత్యాలకు ఎమ్మెల్సీ కవిత

### జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు హాజరు

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జాగృతి ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకలకు హాజరుకానున్నారు. పలువురి ఇండ్లలో బతుకమ్మ పేర్చే కార్యక్రమంలో పాల్గొంటారు. జగిత్యాల మినీస్టేడియానికి చేరుకొని బతుకమ్మ ఆడడంతో పాటు, పండుగ ప్రాశస్త్యం, సాంస్కృతిక అంశాలపై ప్రసంగించనుండగా, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

- జగిత్యాల, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ)



మెట్‌పల్లి రూరల్: బండలింగాపూర్ గండిహనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు

.. 8లో

- డా. సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించండి
- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు
- గండిహనుమాన్ ఆలయంలో పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం